# బీఆర్ఎస్ నేతపై.. పేటీఎం రికవరీ ఏజెంట్లు దాడి

## చంపుతామని బెదిరింపులు

### నిందితులను అదుపులోకి తీసుకున్న మీర్‌పేట పోలీసులు

బడంగ్‌పేట, జూన్ 21: పేటీఎం రికవరీ ఏజెంట్లమంటూ వచ్చిన వ్యక్తులు బీఆర్ఎస్ నేతపై కత్తులతో దాడికి యత్నించారు. ఈ ఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాధితుడి కథనం ప్రకారం.. గుర్రంగూడకు చెందిన అశోక్ అలియాస్ డేవిడ్‌ను గత పది రోజులుగా పేటీఎం ఏజెంట్లు చంపుతామని బెదిరిస్తున్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో అశోక్ భార్య జ్యోతి బీఆర్ఎస్ పార్టీ కో-ఆప్షన్ సభ్యురాలు. బడంగ్‌పేటలో హోటల్, బేకరీ నిర్వహిస్తున్నారు. ఇటీవల పేటీఎంలో రూ.6 లక్షల లోన్ తీసుకున్నాడు. అందులో రూ.1.60 లక్షలు చెల్లించాడు. మిగతా డబ్బులు వాయిదాల ప్రకారం చెల్లిస్తానని ఒప్పందం చేసుకున్నాడు. వాయిదా సమయానికి ముందే పేటీఎం ఏజెంట్లమంటూ కొందరు బెదిరించడమే కాకుండా.. అశోక్ కదలికలపై నిఘా పెట్టి వేధిస్తున్నారు. రెక్కీ నిర్వహించాం.. నిన్ను చంపుతామంటూ.. ఫోన్ చేసి అశోక్‌ను బెదిరిస్తున్నారు. శుక్రవారం ఒకేసారి ఐదుగురు కత్తులతో దాడికి యత్నించారు. బెంగళూరులో కూడా దాడికి యత్నించారని, అక్కడ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు అశోక్ తెలిపాడు. శుక్రవారం మధ్యాహ్నం కూడా బడంగ్‌పేటలో ఉండగా ఐదుగురు వచ్చి దాడికి యత్నించారని అశోక్ మీర్‌పేట పోలీసులకు సమాచారమిచ్చాడు. ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ తెలిపారు. ఐదుగురు కత్తులు, తల్వార్లతో దాడికి యత్నించారంటూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో అశోక్ వివరించాడు. అతడిపై దాడికి యత్నించిన వారిలో మహేశ్, పవన్, చిరంజీవి, గురుచరణ్ సింగ్, మరో వ్యక్తి ఉన్నాడని పేర్కొన్నాడు. వారి నుంచి తనకు ప్రాణహాని ఉన్నదంటూ ఫిర్యాదులో తెలిపాడు. తననే కాకుండా.. తన కుటుంబసభ్యులందరికీ ఫోన్లు చేసి బెదిరిస్తున్నారంటూ అశోక్ ఆందోళన వ్యక్తం చేశాడు. తనకు వారి నుంచి రక్షణ కల్పించాలంటూ ఇన్‌స్పెక్టర్ కాశీవిశ్వనాథ్‌ను కోరాడు. ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకొని, కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.



అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో యోగాసనాలు చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది



శుక్రవారం అంబర్‌పేట సీఆర్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన యోగా డేలో పాల్గొన్న రాచకొండ సీపీ తరుణ్‌జోషి, డీసీపీలు, ఏసీపీలు తదితరులు ..

# వేధింపులపై షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయండి

## రాచకొండ మహిళా సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్




సిటీబ్యూరో, జూన్ 21 (నమస్తే తెలంగాణ): వేధింపులపై మౌనంగా ఉండవద్దని, షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలని రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఉషా విశ్వనాథ్ సూచించారు. ఈ నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రాచకొండ షీ టీమ్స్‌కు 155 ఫిర్యాదులు అందాయన్నారు. దీంతో పాటు బస్టాండ్లు, రైల్వే, మెట్రో స్టేషన్లు, విద్యా కేంద్రాలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో తిరుగుతూ డెకాయి ఆపరేషన్లు నిర్వహించి 111 మంది పోకిరీలను పట్టుకున్నామన్నారు. వారికి ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అదే విధంగా.. మౌలాలిలో నివాసముంటున్న బాధితురాలి ఇంటికి పోస్టు వచ్చిందంటూ వెళ్లిన నిందితుడు వేధింపులకు గురిచేయడంతో మల్కాజిగిరి షీ టీమ్స్ అతడిపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు తెలిపారు.

# కిడ్నాప్ కేసులో మరో నలుగురి అరెస్టు

శేరిలింగంపల్లి, జూన్ 21: ఆర్థిక లావాదేవీల్లో తలెత్తిన వివాదంలో వరుసకు బావను బావమరిది కిడ్నాప్ చేసిన ఘటనలో మరో నలుగురు నిందితులను గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం.. ఈ కేసులో ఇప్పటికే ప్రధాన నిందితులైన గౌతమ్, అశోక్‌రెడ్డితో పాటు మరో నిందితుడు నరేశ్‌ను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కాగా, ఈ కిడ్నాప్ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. నిందితులను పట్టుకునేందుకు రెండు ప్రత్యేక బృందాలను రంగంలోకి దిగారు. పరారీలో ఉన్న నిందితుల్లో మరో నలుగురు నిందితులు హాఫీజ్‌పేటకు చెందిన ఉటుకూరి దినేశ్ (24), జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన ఎరువ ప్రశాంత్‌రెడ్డి(30), కూకట్‌పల్లికి చెందిన నరపురెడ్డి సునీల్‌కుమార్(41), మూసాపేటకు చెందిన మానేపల్లి గౌతమ్ శ్రీనివాస్(21)లను పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. కిడ్నాప్ కేసులో మిగతా నిందితులను కూడా పట్టుకునేందుకు గచ్చిబౌలి పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.



విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

# విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

## జిల్లా అధికారులకు కలెక్టర్ సూచన

సిటీబ్యూరో, జూన్ 21 ( నమస్తే తెలంగాణ ): వసతి గృహాల విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగేలా ఉపాధ్యాయులు, వసతి గృహాల సంక్షేమ అధికారులు తీర్చిదిద్దాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం వసతి గృహాల నిర్వహణపై ఆయన సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ జిల్లాలో 50 వసతి గృహాలు ఉన్నాయని, ఏడు వేల మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. పిల్లలకు మంచి ఆహారం, క్రమశిక్షణ, నాణ్యమైన విద్యాబోధన అందించాలని కోరారు. విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేయాలని సూచించారు. బాగా పనిచేసే అధికారులకు ప్రోత్సాహం అందిస్తామని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం పది, ఇంటర్, ఐసెట్‌లో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. ఐసెట్‌లో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు సాధించిన దారుషిఫ బీసీ కళాశాల, బీసీ హాస్టల్ విద్యార్థి జెల్లా భారత్‌ను కలెక్టర్ అభినందించారు. ఇంటర్‌లో 959 మార్కులు సాధించిన యాకుత్‌పుర బీజీ కాలేజీ విద్యార్థి ఎన్. అభిషేక్, ఎస్సెస్సీలో 9.5 జీపీఏ సాధించిన గోల్కొండ బీసీ హాస్టల్ విద్యార్థి బోయిన ప్రభాకర్, జాడే విశాల్, కుమారి ఆదిలక్ష్మి, గణేశ్‌ను కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, డీఆర్ఓ వెంకటాచారి, జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారి జి.ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

# బాలిక అపహరణ.. పదేండ్ల జైలు

## బాధితురాలికి రూ. రెండు లక్షల పరిహారం

రంగారెడ్డి జిల్లా కోర్టులు, జూన్21 (నమస్తే తెలంగాణ): బాలికకు ప్రేమ, పెండ్లి పేరుతో మాయమాటలు చెప్పి అపహరించిన నిందితుడు లక్ష్మణ్((20)కు పదేండ్ల జైలు శిక్ష, రూ. ఎనిమిది వేల జరిమానా విధిస్తూ.. బాధిత బాలికకు రూ. రెండు లక్షల పరిహారం అందజేయాలని న్యాయసేవా సంస్థను ఆదేశిస్తూ రంగారెడ్డి జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయస్థానం తీర్పునిచ్చింది. అదనపు పీపీ సునీత కథనం ప్రకారం.. సరూర్‌నగర్‌కు చెందిన లక్ష్మణ్ ప్రైవేట్ ఉద్యోగి. స్థానికంగా ఉండే బాలికకు ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి ముగ్గులోకి దింపాడు. అయితే, 2018లో బయటకు వెళ్లిన బాలిక తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆమె బంధువులు సరూర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసిన పోలీసులు పెండ్లి పేరుతో బాలికను తీసుకెళ్లిన లక్ష్మణ్‌ను అరెస్టు చేశారు. దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

# కూతురిపై లైంగిక దాడి కేసులో జీవిత ఖైదు

## - చనిపోయేంతవరకు జైలులోనే..!

## తీర్పు వెల్లడించిన న్యాయస్థానం

నాంపల్లి కోర్టులు, జూన్ 21 (నమస్తే తెలంగాణ) : హుస్సేనీ ఆలం పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన లైంగిక దాడి కేసులో తండ్రి షమీమ్ ఖాన్ (41)కు జీవితఖైదు విధిస్తూ శుక్రవారం 12వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి టి.అనిత సంచలన తీర్పు వెల్లడించారు. చనిపోయేంతవరకు నిందితుడు జైలు శిక్షను అనుభవించాలని, 5 వేల జరిమానాను చెల్లించాలని తీర్పులో వెల్లడించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు నెలలు జైలు శిక్షను అనుభవించాలని కోర్టు సూచించింది. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంరెడ్డి కథనం ప్రకారం.. కూతురిపై లైంగిక దాడికి పాల్పడినట్టు బాలిక తల్లి పోలీసులను ఆశ్రయించిందన్నారు. 2022లో తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌స్పెక్టర్ జి.నగేశ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన కోర్టు నిందితుడికి శిక్షను ఖరారు చేసింది.

# ఈ నెల 23న ఒలింపిక్ డే రన్..

## కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్ ఆట ప్రతినిధి, జూన్ 21: ఈ నెల 23వ తేదీ ఉదయం ఏడు గంటలకు నిర్వహించనున్న 38వ వార్షిక ఒలింపిక్ డే రన్ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్‌లోని పది కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున ఏర్పాట్లను పూర్తి చేసినట్టు శాసన మండలి సభ్యుడు, ఒలింపిక్ డే రన్ కమిటీ చైర్మన్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. లాల్‌బహదూర్ స్టేడియంలోని ఫతేమైదాన్ క్లబ్‌లో శుక్రవారం జరిగిన తెలంగాణ ఒలంపిక్ క్రీడాసంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలోని మారుమూల గ్రామాల్లో నివాసముంటున్న ప్రతి చిన్నారిలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ నెల 23వ తేదీ ఒలింపిక్ డే రన్ గ్రేటర్ హైదరాబాద్‌లోని పది కేంద్రాల నుంచి పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో చాతిరి బాబురావు సాగర్, ప్రేమ్‌రాజ్, మధు, మహేశ్ సాగర్, శ్రీనివాస్ గౌడ్, దొంతి వినోద్ కుమార్ గౌడ్, జగన్మోహన్ గౌడ్, బి.వెంకటేశ్, విజయ్‌పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## డీసీపీ పరవస్తు మధుకర్‌స్వామి

సిటీబ్యూరో, జూన్ 21 (నమస్తే తెలంగాణ): ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడుతాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అంబర్‌పేట పోలీస్ స్క్రీనింగ్ కళాశాల డిప్యూటీ కమిషనర్ పరవస్తు మధుకర్ స్వామి అన్నారు. శుక్రవారం రాణిగంజ్‌లోని గుజరాతీ హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ల్యాండ్ (హైదరాబాద్), రాంకీ ఫౌండేషన్, కిమ్స్ ఫౌండేషన్లతో కలిసి పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరంలో విద్యార్థులతో పాటు శిక్షణ తీసుకుంటున్న 500 మంది విద్యార్థులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం వైద్యులు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థల ప్రతినిధులు ముప్వా రాంరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, ప్రొఫెసర్ లక్ష్మీకుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు .

# యోగా ప్రపంచానికే గొప్ప కానుక

## దక్షిణ మధ్య రైల్వే జోనల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ): యోగా ప్రపంచానికి మనజాతి అందించిన గొప్ప కానుక అని దక్షిణ మధ్య రైల్వే (ఎస్సీఆర్) జోనల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ ఆధ్వర్యంలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం సికింద్రాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఆర్ అదనపు జనరల్ మేనేజర్ ఆర్.ధనుంజయులు, ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ పి.కిశోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలపై అవగాహనకు 'ఏవీ' వాహనాన్ని ప్రారంభించిన సీపీ కొత్తకోట

సిటీబ్యూరో, జూన్ 21 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో నగర ప్రజలను సమాజంలో జరుగుతున్న నేరాలపై అప్రమత్తంగా ఉండే విధంగా చేసేందుకు వారిలో అవగాహన కల్పించేందుకు ఆడియో, వీడియో వాహనాన్ని (ఏవీ) అందుబాటులోకి తెచ్చారు. ఈ వాహనాన్ని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో జెండా ఊపి ప్రారంభించారు. మైండ్‌స్పేస్ రహేజా సహకారంతో ఈ వాహనాన్ని అందుబాటులోకి తెచ్చామని హెచ్‌సీఎస్‌సీ ప్రతినిధులు వెల్లడించారు.

# భార్య హత్య కేసులో భర్తకు ఏడేండ్ల జైలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, జూన్ 21 (నమస్తే తెలంగాణ): మద్యం మత్తులో నిత్యం భార్యను శారీరకంగా, మానసికంగా వేధించి.. హత్య చేసిన నిందితుడు మాస రాజు (53)కు ఏడేండ్ల జైలు శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ రంగారెడ్డి రెండో అదనపు జిల్లా న్యాయస్థానం తీర్పునిచ్చింది. అదనపు పీపీ రఘు కథనం ప్రకారం.. మైలార్‌దేవ్‌పల్లి రాజీవ్‌గృహకల్ప నివాసి రాజు నిత్యం మద్యం సేవించి కుటుంబ సభ్యులను వేధించాడు. దీంతో కొడుకు ఇంట్లో నుంచి వెళ్లిపోయి వేరుగా ఉంటున్నాడు. ఇక ఇంట్లో నిందితుడు రాజు, అతడి భార్య అనిత మాత్రమే ఉన్నారు. ఎన్నిసార్లు నచ్చజెప్పినా తన వైఖరి మార్చుకోని రాజు.. భార్యను చిత్రహింసలు పెట్టాడు. ఈ క్రమంలో 2022, మే 8న మద్యం మత్తులో భార్యతో గొడవపడ్డ రాజు.. అనితపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. స్థానికులు వచ్చి మంటలు ఆర్పివేసి ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందింది. జరిగిన ఘటనపై మృతురాలి కొడుకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకున్న మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు నిందితుడు రాజును అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. తదుపరి దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

# పెండ్లి చేసుకుంటానని మోసం.. యువకుడి రిమాండ్

కాచిగూడ,జూన్ 21: పెండ్లి చేసుకుంటానని ఓ యువతికి మాయమాటలు చెప్పి.. ఆమెతో కొన్ని రోజులు సహజీవనం చేసి, చివరకు ముఖం చాటేసిన ఓ యువకుడిని కాచిగూడ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ పి.లక్ష్మీకాంత్‌రెడ్డి కథనం ప్రకారం.. ఆదర్శనగర్‌లోని సంజయ్‌గాంధీనగర్ ప్రాంతానికి చెందిన పవర్ విశాల్ (26) ప్రైవేటు ఉద్యోగి. చిక్కడపల్లి నివాసి అయిన 27 ఏండ్ల యువతితో అతడికి పరిచయం ఏర్పడింది. వీరిద్దరు కొన్ని నెలల పాటు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. సహజీవనం కూడా చేశారు. పవర్ విశాల్ అందమైన అమ్మాయిలను పరిచయం చేసుకుంటూ మాయమాటలు చెబుతూ బుట్టలో వేసి లొంగదీసుకుంటాడని దర్యాప్తులో తేలింది. అయితే, బాధిత యువతి పెండ్లి విషయాన్ని ప్రస్తావించగా.. ఇదిగో, అదిగో.. అంటూ చెబుతూ మరో యువతిని పెండ్లి చేసుకున్నాడు. దీంతో మోసపోయినట్లు గ్రహించిన బాధిత యువతి కాచిగూడ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న అడ్మిన్ ఎస్సై డి.సుభాష్ శుక్రవారం పవర్ విశాల్‌ను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

# అమ్మను ఆస్పత్రిలో చేర్పించామంటూ..

వెంగళరావునగర్, జూన్ 21: అమ్మను ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించాం.. ఎమర్జెన్సీ ట్రీట్‌మెంట్ కోసం డబ్బు పంపించండి.. అంటూ ఒకరిని బోల్తా కొట్టించి.. డబ్బు దోచుకెళ్లిన ఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఆసిఫ్‌నగర్‌కు చెందిన పి.కాళిదాస్ ప్రైవేట్ ఉద్యోగి. అతడి తల్లి శారద, కోడలు శైలజ చికిత్స నిమిత్తం ఈ నెల 18న ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లారు. దుండగులు కాళిదాస్‌కు ఫోన్‌చేసి.. మీ తల్లి ఆరోగ్యం సీరియస్ అవడంతో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించామని చెప్పాడు. మధురానగర్ పిల్లర్ నంబర్ 1488 వద్దకు వెంటనే రావాలని సూచించాడు. బాధితుడు పిల్లర్ నంబర్ 1488 వెళ్లగా.. తన పేరు దినేశ్.. అని ఓ వ్యక్తి పరిచయం చేసుకున్నాడు. లక్ష రూపాయలతో కూడిన శస్త్ర చికిత్స జరుగుతున్నదని చెప్పడంతో బాధితుడు రెండు దఫాలుగా 83093 21061 నంబర్‌కు రూ.46 వేలు ఆన్‌లైన్‌లో పంపాడు.

కారు తెస్తానని చెప్పి వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తి తిరిగి రాలేదు. బాధితుడి తల్లి, కోడలు వద్ద ఫోన్ లేదు. ఇది అవకాశంగా తీసుకున్న ఆగంతకుడు మోసం చేశాడని పేర్కొంటూ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

### ASTROLOGY

★మావద్ద నవరత్నాలు, పచ్చ, నీలం, పగడం, పుష్యరాగం, ముత్యం, కెంపు మొ॥ జాతిరత్నాలు లభించును. సంప్ర: SLNJ, షాపు నెంబర్: 3-4-444/1, జనరల్ బజార్, Venu Anumala. Ph: 9032701999. NT-334210

### ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-327846

### WATER PROOFING

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం॥ గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-333884

★Srinivas Water Proofing Service: Specialist in Walls, Slab Crack Filling, Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 yrs. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-333876

### PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-334214

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-334110

### PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

### GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

### GRE/IELTS - హోం ట్యూషన్స్

★అమెరికా వెళ్లాలనుకునే విద్యార్థులకు వారి ఇంటి వద్దనే SAT/GRE/IELTS కోచింగ్ - 30 సం॥ల అనుభవం కలిగిన ట్రైనర్‌చే ఇంగ్లీష్ & మ్యాథ్స్ చెప్పబడును. Abroad Avenues. Ph: 7337553535. NT-333702

### OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట/ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665. NT-327737

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-327838

### CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

### SERVICES

★కోర్టు కేసులతో బాధపడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. (Party in Person) మీకు న్యాయ సలహాలు ఇస్తాము. GLS, L.B.Nagar, Hyd., ఫోన్: 7893011777, 7702771626. NT-334242

### FOR SALE

★తక్కువగా ఉపయోగించిన రెస్టారెంట్ S.S. కిచెన్ స్టవ్స్: సింగిల్, డబుల్, ట్రిపుల్ బర్నర్, వర్క్ టేబుల్, డక్ట్, S.S. హుడ్ ఫిల్టర్స్‌తో, 5Hp మోటార్, వెట్ గ్రైండర్, ఫర్నిచర్ మొదలగునవి సేల్‌కి కలవు. Cont: 9395376092. NT-325909

### PLOT FOR SALE

★బీబీనగర్ స్వర్ణగిరి టెంపుల్ దగ్గర ఫాం సైట్ 121, 242 గజాల ప్లాట్లు మరియు భువనగిరి, యాదగిరిగుట్టలో HMDA/DTCP ప్లాట్లు కలవు. Ph: 8639201611, 9849370812. NT-334247

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 7569805677. NT-327662

★బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396

★కీసర బొమ్మలరామారం, HMDA లిమిట్స్‌లో గే॥క॥ ఫుల్ డెవలప్‌మెంట్స్, 4 లైన్స్ రోడ్‌కు దగ్గరలో ప్లాట్స్ కలవు. Rs. 5,499/- per Sq.yd. Ph: 8121643053. NT-334239

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-333886

★ఆలేరు-కొలనుపాక DTCP వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ కలవు. Sq.yd. – 6,999/– మాత్రమే. వివరాలకు: 7989747927, 8688980372. NT-334244

★101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

★FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara Collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873

### FLAT FOR SALE

★Jeedimetla, TSIIC Colony, Shapur Rd., New 2 & 3BHK, 1000-1550 Sft. @ 5500 Per Sft., Gym, Party area, 100% Vastu, Power Backup. Ph: 9989225665, 8790738313. NT-333809

★Flat No. 502, 2BHK, 1219 Sft., E/F, NCD Vivanta, Opp. Vijetha Super Market, Mokila. Ph: 8297565101. NT-333659

★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-333892

### HOUSE FOR SALE

★Triplex Villas @ Kompally, just 100m away from Main Road, BUA 3200 Sft., Ground + 2 + Pent House, 4BHK, Home Theater, Gym, 2 Car Parkings: 7989823139, 9866809090. NT-327849

★వరంగల్ హైవే @ ఆలేరు టౌన్‌కి అతి సమీపంలో DTCP అప్రూవ్డ్ TLp No. 232/2022/H కేవలం @ 17.90 లక్షలకే indp ఇల్లు కట్టుకోవడానికి అనుకూలమైన స్థలం. స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9030751733. NT-333878

### WANTED

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-016

★Hyd. లోని ప్రముఖ లోన్స్ ఆఫీస్ నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. కొత్తపేట, దిల్‌సుఖ్‌నగర్. సంప్రదించండి సెల్: 9030913251. NTW-5960

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339520

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు సిబ్బంది కావలెను. *Sales Executives-20 Nos.: Salary + Incentives. *Sales Managers-10 Nos.: Salary + Incentives. *Tele Callers-05 Nos.: Salary + Incentives. Call me: 7842229101, 6303886898. NT-333707

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 9000333325ని సపోర్ట్ చేస్తాము. NT-339516

### CHANGE OF NAME

★I, GAJANAN SAHEBRAO PAITHANE, R/o. Takarkhed Helga, Buldhana, Maharashtra-444 301, have Changed My Son's Name from HARISHAD GAJANAN PAITHANE to HARSHAD GAJANAN PAITHANE, vide affidavit Dt. 21-6- 2024, before Sec-bad Court. NT-334249

★I, MUDURUKOLLA SANDHYA RANI, D/o. Mudurukolla Chander, R/o. Flot No. 501, 6th Floor, Plot No. 1293, 1294, SR Skyview, Gokul Plots, Near KPHB, Kukatpally, Hyderabad-500 085, Telengana. Changed My Name from MUDURUKOLLA SANDHYA RANI to MADDENENI SANDYA, W/o. Maddeneni Srinivas for all My future purposes. NT-333898

★I, MADDEVENI SRINIVAS, S/o. Maddeveni Narayana, R/o. Flot No. 501, 6th Floor, Plot No. 1293, 1294, SR Skyview, Gokul Plots, Near KPHB, Kukatpally, Hyderabad-500 085, Telengana. Changed My Name from MADDEVENI SRINIVAS to MADDENENI SRINIVAS, S/o. Maddeneni Narayana for all My future purposes. NT-333898

★I, BHASKARA VENKATA RAGHAVENDER RAO, S/o. Baskar Muralidhar Rao, R/o. H.No. 1-10-28/232/44, Nagarjuna Nagar Clny., ECIL, Medchal-Malkajgiri-500 062, TG, have Changed My Name from BASKER VENKAT RAGHAVENDRA RAO to BHASKARA VENKATA RAGHAVENDER RAO as per Aadhar for all future purposes. NT-333810

★I, BHASKARA UMADEVI, W/o. Baskar Muralidhar Rao, R/o. H.No. 1-10-28/232/44, Nagarjuna Nagar Clny., ECIL, Medchal-Malkajgiri-500 062, TG, have Changed My Name from BASKER UMA DEVI (DOB: 20/11/1949) to BHASKARA UMADEVI (DOB: 4/11/1956) as per Aadhar for all future purposes. NT-333811

### CHANGE OF NAME

★I, GUTHA SANDHYA, Daughter of Gutha Jaipal Reddy, Resident of 4-12-1065/1/302, Vanasthalipuram, Telangana, have Changed My Name to GUTHA SANDHYA REDDY. NT-333812

★I, BASANI FRANSISCA, W/o. Late Basani Chinnapa Reddy, R/o. Villa 201, First Leaf, Gopanpally, Journalist Colony, VTC: Gachibowli, Serilingampally, K.V. Rangareddy District-500 032, Telangana State. My Name Changed from BASANI FRANSISCA to BASANI FRANSISCA REDDY, affidavit Dt. 21-06-2024 duly signed by P.Raveendranath, Adv. & Notary. NT-333813

★I, SANGEETA V, D/o. Late Nk R Vijaya Kumar, Army ID Number 2578914L, R/o. H.No. 37-65, J.J.Nagar Colony, Neredmet X-Roads, Medchal-Malkajgiri Dist., TS-500 094. My incorrect Name is SANGITHA, My correct Name is SANGEETA.V and My DOB: 08/05/1977 as per My SSC. NT-333814

★I, PARUPALLI LIKITHA, D/o. P.Anil, R/o. H.No. 11-13-1113/2/G4, Sri Tirumula Arcade, Rd.No. 2 Dwaraka Nagar, Saroornagar, R.R. Dist.-500 035, have Changed My Name from PARUPALLI LIKITHA to PARUPALLI SAI LIKHITHA for Passport & all future purposes. NT-333739

★I, MOHAMMAD IKRAM AHMED KHAN, S/o. Sultan Ahmed Khan, H.No. 10-3-69/1/19&20, Royal Colony, Humayun Nagar, Hyderabad, Telangana-500 028. Changed My Name IKRAM AHMED KHAN, S/o. Sultan Ahmed Khan. NT-333737

★I, Adasker Rajesh, S/o. Madhav Adasker, R/o. H.No. 3-1-1/3/37/3/1, Kranti Nagar, Adilabad-504 001, India, have Changed My Name to ADASKAR RAJESH. NT-35730

★I, P.GANESHWAR, S/o. P.Rajeshwar, R/o. Plot No. 58, S/P Agriculture Colony, Hyderabad-79, have Changed My Name to P.GNANESHWAR as per Aadhar. NT-35733

### LOST

★I, RUBI GOGOI, D/o. Bhadreshwar Gogoi, R/o. Kakatiya Hills, Madhapur, Hyderabad, Lost My Original Passport bearing No. N8830152 in Madhapur on 15/05/2024. If found, Contact: 9085450234. NT-12209

★I, KASHYAP RAMANIKLAL SHETH, S/o. Ramaniklal Sheth, R/o. Flat No. 203, Akash Innova Apartments, 2-3-527/18, Near Terapanth Bhavan, D.V.Colony, Secunderabad. I have Lost My Original Passport No. J0251469, while travelling on My bike from D.V.Colony to Ranigunj, Hyderbasti. If found, pls. Contact me: 9246215867. NT-334248

★I, S.T.RAMA KRISHNA, S/o. S.T. Venugopal Chari, R/o. H.No. 5-2-396/BC/14B, Bhavani Enclave, Sahebnagar kalan, Vanasthalipuram, RR Dist.-500 070, TS, have Lost Sale Deed Link Document bearing No. 7647/2002. If anybody found, please Contact: 9533518800. NT-333900

★I, PARANDA RANGAMMA, W/o. Late Paranda Yadaiah, R/o. H.No. 5-2-59, Harijanwada, Sahabnagar, Vanastalipuram, Hayathnagar (M), Ranga Reddy-500 070, T.S. have Lost Original Sale Deed Documents bearing No: 1920/2013, in tha Name of My Husband PARANDA YADAIAH while traveling by bike on 09/06/2024. If anybody found, Call: 8179820148. NT-333899

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202 | మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126 | ఉప్పల్, తార్నాక : 9182777806 | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205